ఇంటి వంటకాలతో దసరా సంబురాలు

సందడిగా నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే బొనాంజా ఏడో లక్కీ డ్రా

లక్కీ డ్రాలో పాల్గొన్న నమస్తే తెలంగాణ అడ్వర్టయిజ్‌మెంట్ ఏజీఎం రాములు, షీరో సంస్థ కోఆర్డినేటర్ విజయ్ వర్మ, జీఆర్‌2 అడ్వర్టయిజర్ రాజేశ్వర్, యాడ్స్ డిప్యూటీ మేనేజర్ షానవాజ్, షీరో సంస్థ అధీకృతదారులు సువర్ణాదేవి

మెహిదీపట్నం, అక్టోబర్ 8: ఇంటి వంటకాలతో దసరా పండుగ సంబురాలు నిర్వహించుకోవడానికి నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే కృషి చేస్తున్నాయి. ఇందులో భాగంగా పండుగ షాపింగ్ బొనాంజా పేరుతో లక్కీ డ్రాను నిర్వహిస్తున్నారు. దశాబ్ద కాలంగా ప్రతి సంవత్సరం దసరా సందర్భంగా నిర్వహించే లక్కీ డ్రాను మంగళవారం సాయంత్రం మెహిదీపట్నం నానల్‌నగర్‌లో ఉన్న షీరో ఇంటి వంటకాల కేంద్రంలో నిర్వహించారు. లక్కీ డ్రాలో ముగ్గురు విజేతలను ప్రకటించారు. నమస్తే తెలంగాణ అడ్వర్టయిజ్‌మెంట్ ఏజీఎం రాములు, షీరో సంస్థ కోఆర్డినేటర్ విజయ్ వర్మ, షీరో సంస్థ అధీకృతదారులు సువర్ణాదేవి, యాడ్స్ డిప్యూటీ మేనేజర్ షానవాజ్‌లతో కలిసి డ్రా తీశారు. మొదటి బహుమతి ఎస్‌కే షాహీర్ (కూపన్ నెం 028931), రెండో బహుమతి రాజు (కూపన్ నెం 029650) షీరో వినియోగదారులకు రాగా, మూడో బహుమతి చర్మాస్‌లో షాపింగ్ చేసిన ఫయాజ్(కూపన్ నెం 005295) విజేతలుగా నిలిచారు. నమస్తే తెలంగాణ, తెలంగాణటుడే సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ డ్రాలో కేఎల్ఎం ఫ్యాషన్ మాల్, బిగ్ సీ, ఆల్మండ్ హౌస్ భాగస్వామ్యం అందిస్తుండగా ప్రచార కర్తగా టీ న్యూస్, డిజిటల్ ప్రచార కర్తగా సుమన్ టీవీలు వ్యవహరిస్తున్నాయి. బొనాంజాలో ఏడో డ్రాను షీరో కేంద్రంలో నమస్తే తెలంగాణ అడ్వర్టయిజ్‌మెంట్ ఏజీఎం రాములు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ నెల 9 వరకు కొనసాగనున్న దసరా బొనాంజాను గ్రేటర్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏజీఎం రాములు సూచించారు. షాపింగ్ బొనాంజా ప్రకటనలు చూసి ఎంపిక చేసిన ఔట్‌లెట్‌లలో షాపింగ్ చేసి గిఫ్ట్ గెలుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో షీరో సంస్థ కోఆర్డినేటర్ విజయ్ వర్మ, సభ్యురాలు సువర్ణాదేవి, ఏడీవీటీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

డ్రాలో పాల్గొని బహుమతులు గెలుచుకోవాలి

దసరా పండుగ సందర్భంగా బొనాంజా లక్కీ డ్రా ద్వారా అందించడం సంతోషంగా ఉంది. షీరో వంటకాలతో కలిసి నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడేలు మొదటి సారి ఇక్కడ డ్రాను నిర్వహించడం ఎప్పటికీ మరచి పోలేము. ఇలాంటి లక్కీ డ్రా కార్యక్రమం వినియోగదారులకు సంబురాలను తెస్తుంది. డ్రాలో పాల్గొని బహుమతులు గెలుచుకోవాలి. పండుగకు మా కస్టమర్లకు బహుమతులు రావడం అదృష్టంగా భావిస్తున్నా.

– విజయ్ వర్మ, షీరో సంస్థ కోఆర్డినేటర్

సంతోషంగా ఉంది

నమస్తే తెలంగాణ,తెలంగాణ టుడే సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బొనాంజా లక్కీ డ్రాలో పాల్గొనడం సంతోషంగా ఉంది. లక్కీ డ్రాను నిర్వహించడం అభినందనీయం. ప్రతి సంవత్సరం నిర్వహించే లక్కీడ్రా ద్వారా కొనుగోలుదారులకు దసరా పండుగను ముందే తీసుకువస్తుంది. స్పాన్సర్ల వద్దకు వచ్చి పారదర్శకంగా నిర్వహించడం అభినందనీయం. నమస్తే తెలంగాణ వారి బహుమతులతో స్పాన్సర్లకు కూడా అదనపు అమ్మకాలు జరుగుతున్నాయి. నమస్తే తెలంగాణ,తెలంగాణ టుడే ప్రతి సంవత్సరం లక్కీడ్రా నిర్వహించాలని కోరుకుంటున్నా.

–రాజేశ్వర్, జీఆర్‌2 అడ్వర్టయిజర్

వచ్చేనెల 17న గ్రీన్ హార్ట్‌ఫుల్‌నెస్ రన్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కేంద్ర క్రీడా, యువజన శాఖ సహకారంతో గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్..నవంబర్‌లో గ్రీన్ హార్ట్‌ఫుల్‌నెస్ రన్ నిర్వహిస్తున్నది. పర్యావరణాన్ని కాపాడుకునే క్రమంలో అందరిని భాగస్వామం చేయాలన్న ఉద్దేశంలో గ్రాన్యూల్స్ ఇండియా రెండేండ్లుగా మారథాన్ రన్ నిర్వహిస్తున్నది. ఈ ఏడాది నవంబర్ 17న కన్హా శాంతివనంలో రన్‌కు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిర్వాహకులు అంశాలు వెల్లడించారు. పర్యావరణాన్ని కాపాడాలన్న ఏకైక లక్ష్యంతో ఈ మారథాన్ రన్ నిర్వహిస్తున్నట్లు గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఈడీ ఉమా చిగురుపాటి పేర్కొన్నారు. ఇందులో చిన్న నుంచి మొదలుపెడితే పెద్ద వయసు వరకు అందరిని భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్ తరాలకు మెరుగైన వనరులను అందుబాటులో ఉంచడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ టీటీ ప్లేయర్ నైనా జైస్వాల్, జ్యోతిక శ్రీ, సంజయ్ సెహగల్ పాల్గొన్నారు.

వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

మల్కాజిగిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి కూతురు మాజీ మంత్రి మల్లారెడ్డి మనుమరాలు శ్రేయారెడ్డి వివాహ ఆహ్వాన పత్రికను మంగళవారం నమస్తే తెలంగాణ ఎండీ, రాజ్యసభ సభ్యుడు దామోదర్‌రావు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాదకుమార్, మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను కలిసి అందజేశారు. – మేడ్చల్, అక్టోబర్8(నమస్తే తెలంగాణ)

ఢిల్లీకి రెండో దశ మెట్రో ప్రతిపాదనలు

రెండో దశ పీపీపీ విధానంలో సాధ్యం కాదని స్పష్టీకరణ

సిటీబ్యూరో, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ): ఎట్టకేలకు హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టు ప్రతిపాదనలు ఢిల్లీకి చేరాయి. ఇటీవల ప్రకటించిన 116 కి.మీ మెట్రో మార్గం కాకుండా అంతకు ముందు సిద్ధం చేసిన 76.4 కి.మీ మేర ప్రతిపాదించిన ప్రాజెక్టు వివరాలను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిసి వివరించారు. సుమారు రూ. 24,269 కోట్ల వ్యయం అయ్యే మెట్రో రైలు ప్రాజెక్టుకు కేంద్రంగా అన్ని విధాలుగా మద్దతు ఇవ్వాలని కోరారు. కాగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఔటర్ రింగు రోడ్డు మీదుగా కొంగరకలాన్ ఓఆర్‌ఆర్ ఇంటర్ చేంజ్ నుంచి ఫోర్త్ సిటీ(ఫ్యూచర్ సిటీ) వరకు ప్రతిపాదించిన 40 కి.మీ మెట్రో మార్గాన్ని ప్రస్తావించకుండానే రెండో దశ మెట్రోకు అవసరమైన నిధులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్రిని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టు వివరాలను వివరించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ అధికారులతో పాటు హైదరాబాద్ మెట్రో రైలు అధికారులతో కలిసి కేంద్ర మంత్రితో సమావేశమయ్యారు. కాగా ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న 76.4 కిమీ మార్గాలకు సంబంధించిన డీపీఆర్‌ను సిద్ధం చేసిన హైదరాబాద్ మెట్రో రైలు అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసినట్లు సమాచారం. ఈ వివరాలతోనే కేంద్ర మంత్రిని కలిసి అనుమతులతో పాటు నిధులు సమకూర్చాలని కోరారు.అదేవిధంగా డీపీఆర్‌పై రాష్ట్ర కేబినెట్ ఆమోద ముద్ర వేయాల్సి ఉందని, అప్పటి వరకు ఆలస్యం చేయకుండా కేంద్రంతో రెండోదశపై సంప్రదింపులు చేయాలని నిర్ణయించిన సీఎం రేవంత్ రెడ్డి హుటాహుటిన ఢిల్లీకి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ అధికారులను తీసుకువెళ్లారు.

కేంద్ర,రాష్ట్రాల భాగస్వామ్యంతో..

హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ ప్రాజెక్టును పూర్తిగా పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో చేపట్టారు. తాజాగా రెండోదశ మెట్రో ప్రాజెక్టును అదే విధానంలో చేపట్టడం సాధ్యం కాదని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతోనే చేపట్టాల్సి ఉంటుందని మెట్రో అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం వాటా 30 శాతం, కేంద్ర ప్రభుత్వ వాటా 18 శాతం కలిపి 48 శాతం ఉంటే, మరో 48 శాతం మేర బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి రుణాల ద్వారా నిధులను సమీకరించుకొనే అవకాశం ఉండగా, మరో 4 శాతం మాత్రం పీపీ విధానంలో చేపట్టేందుకు ఉన్న అవకాశాలను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో బ్యాంకు రుణాలు చాలా తక్కువ వడ్డీ రేటు 2శాతం లేదా 2.5 శాతం పొందే అవకాశం ఉంటుందని ఓ మెట్రో అధికారి తెలిపారు. ఇదే విధానాన్ని అమలు చేసే దిశగా ముందుకు వెళతామని, ఇక నుంచి ఎక్కువ జాప్యం లేకుండా మెట్రో రెండో దశ పనులు జరిగేలా చేస్తామనే అభిప్రాయాన్ని మెట్రో అధికారులు వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు దేశంలోని ఇతర మెట్రో నగరాల్లో కొత్తగా మెట్రో ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు వస్తున్నా, హైదరాబాద్ మాత్రం వెనుకబడి ఉంది.

హోటా తాన్లాకప్ విజేత చంద్రశేఖర్‌రెడ్డి

హైదరాబాద్, ఆట ప్రతినిధి: 18వ హైదరాబాద్ ఓపెన్ సీనియర్ టెన్నిస్ టోర్నీ(హోటా) తాన్లా కప్‌లో ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి విజేతగా నిలిచారు. పురుషుల 50 వయసు విభాగం సింగిల్స్‌లో చంద్రశేఖర్ రెడ్డి 9-5తో నీల్‌కంఠ్ దామ్రెపై విజయం సాధించారు. మరోవైపు డబుల్స్‌లో నంద్యాల నరసింహారెడ్డి, నీల్‌కంఠ్ ద్వయం రన్నరప్ టైటిల్ దక్కించుకుంది. మిగతా విభాగాల్లో సూర్యపవన్, విజయ్-శ్రీరామ్, రాజా, శ్రీనివాస్-రాజా, ప్రకాశ్-రమేశ్, గజపతి విజేతలుగా నిలిచారు. వివిధ వయసు విభాగాల్లో వేర్వేరు రాష్ట్రాల నుంచి మొత్తం 240 మంది ప్లేయర్లు పోటీపడ్డ ముగింపు కార్యక్రమానికి మల్కాజిగిరి ఎస్‌వోటీ డీసీపీ రమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో హోటా అధ్యక్షుడు నరసింహారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, సదాశివారెడ్డి, శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీనిధి ఎఫ్‌సీతో అపోలో జట్టు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: శ్రీనిధి దక్కన్ ఫుట్‌బాల్ క్లబ్(ఎస్‌డీఎఫ్‌సీ)..రానున్న సీజన్(2024-25) కోసం అపోలో హాస్పిటల్స్‌తో జట్టు కట్టింది. ఒప్పందంలో భాగంగా ఎస్‌డీఎఫ్‌సీ జెర్సీపై అపోలో లోగో కనిపించనుంది. దీనికి తోడు ప్లేయర్ల ఫిట్‌నెస్, ఆరోగ్యం విషయంలో అపోలో సేవలందించనుంది. ఈ కార్యక్రమంలో ఎస్‌డీఎఫ్‌సీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విక్రమ్‌రావు మాట్లాడుతూ 'అపోలోతో కలిసి పనిచేయడానికి ఆసక్తితో ఎదురుచూస్తున్నాం. హెల్త్‌కేర్ విభాగంలో ప్రపంచ వ్యాప్తంగా వారికి మంచి పేరుంది. దీని ద్వారా శ్రీనిధి బ్రాండ్ విలువ పెరగడంతో పాటు రానున్న సీజన్‌లో ప్లేయర్లు అత్యుత్తమంగా రాణించేందుకు అవకాశం లభిస్తుంది' అని అన్నారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ డైరెక్టర్ రవీందర్ బాబు, కౌశిక్‌రెడ్డి, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

రెజ్లింగ్‌లో సత్తా చాటిన బాలిక

వైష్ణవి సింగ్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ రాజేశ్ గౌడ్

కార్వాన్, అక్టోబర్ 8: 68వ నేషనల్ స్కూల్ గేమ్స్‌లో భాగంగా మహబూబ్ నగర్‌లో నిర్వహించిన కుస్తీ పోటీల్లో షాహినాయత్ గంజ్ ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువున్న వైష్ణవి సింగ్ సత్తా చాటి బంగారు పతకం సాధించింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కుస్తీ పోటీలలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని బంగారు పతకం సాధించడం తమకు ఎంతో గర్వంగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వైష్ణవి సింగ్, తండ్రి దుర్గేశ్ సింగ్‌ను సన్మానించారు.

నాంపల్లి కోర్టులో బతుకమ్మ సంబురాలు

నాంపల్లి కోర్టులు, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ) : బతుకమ్మ సంబురాలను మంగళవారం నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళా న్యాయవాదులు, సిబ్బంది బతుకమ్మలను పేర్చి.. కోర్టు ప్రాంగణంలో ఆట పాటలతో ఘనంగా సంబురాలు జరుపుకొన్నారు. ఈ వేడుకలో నాంపల్లి కోర్టు మహిళా మెజిస్ట్రేట్‌లు, జడ్జీలు పాల్గొన్నారు. హై కోర్టుకు చెందిన మహిళా మూర్తులు కూడా హాజరయ్యారు.

రాచకొండ హెడ్ క్వార్టర్స్‌లో..

సిటీబ్యూరో, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ): మహిళా పోలీసులకు చక్కటి పని వాతావరణాన్ని కల్పించడంతో పాటు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. అంబర్‌పేట్‌లోని రాచకొండ కార్ హెడ్ క్వార్టర్స్‌లో మంగళవారం మహిళా పోలీసులు నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు సీపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

సచివాలయంలో బతుకమ్మను తీసుకెళ్తున్న ఉద్యోగులు

పదోన్నతులు కల్పించాలి

సీజీఎంను కలిసి విన్నవిస్తున్న వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ గుర్తింపు సంఘం అధ్యక్షుడు రాంబాబు యాదవ్

అబిడ్స్, అక్టోబర్ 8: వాటర్‌వర్క్స్‌లో జనరల్ పర్పస్ ఎంప్లాయిస్‌గా చేరిన వారికి జీవితాంతం పదోన్నతులు లభించక అదే హోదాలో పదవీ విరమణ చేస్తున్నారని వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ గుర్తింపు సంఘం అధ్యక్షుడు రాంబాబు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కొమురయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వాటర్ వర్క్స్ ఒకటో సర్కిల్ సీజీఎం వినోద్ భార్గవ్‌ను ఆయన కార్యాలయంలో కలిసి పదోన్నతులు కల్పించాలని కోరారు.

టెన్ టైమ్స్ షార్ట్ ఫిలిం ఆవిష్కరణ

సైలెంట్ షార్ట్ మూవీ టెన్ టైమ్స్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ కేవీ రమణాచారి

తెలుగు యూనివర్సిటీ, అక్టోబర్ 8. వరంగల్ వాయు, సెల్ఫ్ ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మించిన టెన్ టైమ్స్ షార్ట్ ఫిలిం ఆవిష్కరణ కార్యక్రమం నఫీజ్‌రెసిడెన్సీలో గల రమణాచారి కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ప్రముఖ సినీ, టీవీ నటులు బాలాజీ, కుమారి గుంటి రవళి, అనిత సింహ ముఖ్య పాత్రలలో నటించిన ఈ షార్ట్ ఫిలింకు స్క్రీన్ ప్లే, దర్శకత్వం రామడుగు వసంత్ వహించారు.

చేతబడి చేశా.. 48 గంటల్లో చస్తారు

బ్లాక్‌మెయింలింగ్‌కు పాల్పడిన నకిలీ బాబా అరెస్ట్

సిటీబ్యూరో, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ): మంత్రాలు, చేతబడితో మీ సమస్యలను పరిష్కరిస్తానంటూ నమ్మిస్తూ మోసాలకు పాల్పడుతున్న ఓ నకిలీ బాబాను సౌత్‌ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బహదూర్‌పురా, హసన్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఖలీమ్ అలియాస్ మహ్మద్ ఖలీమ్ వృత్తిరీత్యా వాల్ పెయింటర్. బాబా వేషం వేసి మంత్ర , తంత్రాలు చేస్తూ సమస్యలను పరిష్కరిస్తానంటూ అమాయకులను నమ్మిస్తూ డబ్బు సంపాదిస్తుంటాడు, ఇతడిపై గతంలో కాలపత్తార్ ఠాణాలో రౌడీషీట్ నమోదైంది. కాగా ఇతడి గూర్చి తెలుసుకున్న నజియా అనే ఒక మహిళా నకలీ బాబాను ఆశ్రయించి తన అత్త , మామలకు చెందిన ఇర్ఫాన్ కుటుంబంపై మంత్ర, తంత్రాలను ప్రయోగించి వాళ్లను తొలగించుకోవాలని కోరింది. వారిపై తన మంత్రం ప్రయోగిస్తే వారి పని అయిపోతుదంటూ వాళ్ల ఫొటోలు పెట్టి వాటిపై బొమ్మలు ఉంచి కుంకుమ, పసుపు వేసి తన మంత్ర ప్రభావం ఉంటుందంటూ ఆమెకు చెప్పి 48 గంటల్లో వాళ్లు చనిపోతారంటూ నమ్మించాడు. ఈ సంఘటనను వీడియో తీసి వాటిని ఇర్ఫాన్‌కు పంపించి నీ మీద మంత్ర ప్రయోగం చేశాం, చనిపోతున్నావని, నాకు డబ్బులు ఇస్తే మంత్రం వెనక్కి తీసుకుంటానంటూ బెదిరించాడు. దీంతో బాధితుడు బండ్లగూడ ఠాణాలో ఆ వీడియోల ఆధారంగా ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి నకిలీ బాబాను అరెస్ట్ చేశారు.

సాహితీవేత్తలకు పురస్కారాలు

రవీంద్రభారతి,అక్టోబర్8: రూమ్ టు రీడ్ అనే అంతర్జాతీయ ఎన్జీవో తెలుగులో బాల సాహిత్యంపై కృషి చేసిన రచయితలకు , పబ్లిషర్స్‌కు, కథలకు అనుగుణంగా చిత్రాలు వేసిన అత్యుత్తమ సాహితీ వేత్తలకు 2024 సంవత్సరానికి గాను అవార్డులు ప్రకటించారు. ఢిల్లీలో జరిగిన కార్యక్రమానికి గౌరవ అతిథిగా తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి పాల్గొని అవార్డులను అందజేశారు. తెలంగాణ నుంచి మంచి పుస్తకం పబ్లిషర్ అయిన కోసరాజు సురేశ్‌కు అవార్డులను డాక్టర్ నామోజు బాలాచారి అందజేశారు.

సురేశ్‌కు అవార్డును అందజేస్తున్న డాక్టర్ నామోజు బాలాచారి

ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటు హర్షణీయం

మాట్లాడుతున్న బీసీ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ

కాచిగూడ,సెప్టెంబర్ 8: ఒకే క్యాంపస్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించడం పై బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం కాచిగూడలోని అభినందన్ హోటల్ ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి రూ.25 కోట్లు కేటాయించి మొత్తం రూ.5 వేల కోట్లతో స్కూళ్లను ఏర్పాటు చేయడం శుభసూచికమన్నారు. నీల వెంకటేశ్, జనార్దన్, నందగోపాల్, వేముల రామకృష్ణ, ఉదయ్‌నేత, ప్రణీతరాణి పాల్గొన్నారు.